క్లుప్తంగా

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి



నిజామాబాద్ సిటీ: పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నరేందర్ రెడ్డి మెదక్–నిజామాబాద్–కరీంనగర్–ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారయ్యారు. తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



జక్రాన్‌పల్లి: రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో తొర్లికొండ విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించారు. పాఠశాలలు శనివారం నిర్వహించిన సమావేశంలో ప్రతిభ చాటిన క్రీడాకారులను ఎంఈవో శ్రీనివాస్ అభినందించారు. ఈ నెల 13 నుంచి 17 వరకు మహారాష్ట్రలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ మర్కంటి గంగామోహన్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, నరసింహరావు, సునీత, కృష్ణ, మాలతి, పల్లె గంగాధర్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



సిరికొండ: రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు సిరికొండ ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం భోజరాం తెలిపారు. మంచిర్యాలలో ఈ నెల 2 నుంచి 4 వరకు నిర్వహించి పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో శనివారం అభినందించారు. పీడీ ప్రశాంత్ పాల్గొన్నారు.

వేడుకలను విజయవంతం చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో తెయూలో ఘనంగా చేపట్టేందుకు నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మినీ సెమినార్ హాల్‌లో జరిగిన కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. సేవాలాల్ జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శాంతాదేవీ, కిరణ్ రాథోడ్, ప్రవీణ్‌కుమార్, బికోజీ, రవీందర్, బబ్లు, దిలీప్, అశోక్, సాగర్, లక్ష్మణ్, శ్రీకాంత్, మోహన్, పృధ్వీ, రాజు, శేఖర్, రాము, సంజు, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నిజామాబాద్‌అర్బన్: యూనివర్సిటీల్లో టీచర్ల పదవీ విరమణ వయస్సును పెంచడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని దుబ్బా చౌరస్తాలో పీడీఎస్‌యూ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, నాగేశ్, నజీర్, రెహన్, సంతోష్, రాజు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు ఇంటర్ లింక్ లైన్

సుభాష్‌నగర్: వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, ఏదైనా కారణాలతో సబ్‌స్టేషన్‌లో సరఫరా నిలిచిపోయినా విద్యుత్ సరఫరా చేసేందుకు ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఆర్ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ సర్కిల్ పరిధిలో 216 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో, 19/33 కేవీ లైన్‌లలో ఇంటర్ లింకింగ్ వ్యవస్థ చేపట్టామని పేర్కొన్నారు. మరో 21 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 21 33 కేవీ లైన్‌లను గుర్తించి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అవసరమైన లైన్‌ల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టి నిరంతర విద్యుత్ సరఫరా దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

బడ్జెట్‌పై మిశ్రమ స్పందన



దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా తయారీ రంగాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర బడ్జెట్‌లో పలు ప్రకటనలు చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సమ్మిళిత అభివృద్ధి, పరిశ్రమలకు మద్దతు ఇచ్చేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొన్ని వస్తువులపై సుంకాలను తగ్గించారు. దీంతో ఎలక్ట్రానిక్స్, కీలక ఔషధాల ధరలు తగ్గనున్నాయి. మరికొన్ని వస్తువులపై మాత్రం కస్టమ్స్ డ్యూటీని పెంచారు. బడ్జెట్‌పై వివిధ రంగాలకు చెందిన వారు తమ అభిప్రాయాలను 'సాక్షి'తో పంచుకున్నారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా..



నిజామాబాద్ సిటీ: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉంది. తెలంగాణకు మొండిచెయ్యి చూయించి ఎన్నికలు జరగబోతున్న బీహార్, ఢిల్లీలకు ఎక్కువ నిధులు కేటాయించారు. జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. పసుపు బోర్డుకు ప్రత్యేకంగా నిధుల ప్రస్తావన లేదు.

– ముష్క సుధాకర్, టీయూసీఐ, జిల్లా ప్రధాన కార్యదర్శి

కార్మిక ప్రజావ్యతిరేక బడ్జెట్



నిజామాబాద్ సిటీ: కేంద్ర బడ్జెట్ ప్రజా, కార్మిక వ్యతిరేకమైనది. చిన్న తరహా, మూతపడ్డ పరిశ్రమలు తెరిపించేందుకు ఎలాంటి కేటాయింపులు చేయలేదు. తెలంగాణకు నిధులు కేటాయించలేదు. కార్మికుల వేతనాల పెంపుపై స్పష్టత ఇవ్వలేదు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయకపోవడం బాధాకరం.

– వై ఓమయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి

బడ్జెట్ సంతృప్తికరంగా ఉంది

ఖలీల్‌వాడి: మధ్యతరగతి వారికి రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఊరట కలిగించింది. క్యాన్సర్‌కు సంబంధించిన కొన్ని మందులపై ఎలాంటి పన్నులు తగలకుండా బాధితులకు అండగా ఉంది. కానీ రైతులకు సంబంధించి పంట గిట్టుబాటు ధర రైతే నిర్ణయించుకునేలా విధివిధానాలు చేయాలి.

– దేగాం యాదగౌడ్, పార్లమెంట్ టీడీపీ కన్వీనర్

కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్



నిజామాబాద్ సిటీ: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లేలా ఉంది. జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు తక్కువ కేటాయించారు.రైతుల బాగోగులు పట్టించుకోలేదు.నిజామాబాద్ రైల్వే అభివృద్ధికి నిధులు కేటాయించలేదు. బీహార్‌కు అధిక నిధులు కేటాయించారు.

– పెద్ది వెంకట్రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

ఘనంగా మార్కండేయ జయంతి



నగరంలోని మార్కండేయ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్: భక్త మార్కండేయ జయంతిని భక్తులు, పద్మశాలి కులస్తులు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని భక్త మార్కండేయ స్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మార్కండేయునికి ఊయల వేసి పాటలు పాడారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ఇందల్వాయి: అన్సాన్‌పల్లిలో



డిచ్‌పల్లి: ఘన్‌పూర్‌లో..



మోపాల్: బోర్గాం(పి)లో..



జక్రాన్‌పల్లి: బ్రాహ్మణ్‌పల్లిలో..

'ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా'

జక్రాన్‌పల్లి: పడకల్‌లో శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. శనివారం జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్‌లో వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఆలయంలో కల్యాణ మండపం కోసం ఎస్‌డీఎఫ్ నిధులతో రూ. 10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను వీడీసీ, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయారెడ్డి, వీడీసీ సభ్యులు ప్రసాద్, ధను, విజయ్, అర్వింద్, సుచిత్, ఎల్లుల్ల ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వర్, శ్రీనివాస్, జగన్, నాయకులు చిన్నారెడ్డి, చిన్న సాయారెడ్డి, కిషన్‌నాయక్, పురుషోత్తం, విఠల్, రాజేందర్, గంగారెడ్డి, జితేశ్, ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ, వీడీసీ సభ్యులు

కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిండు

ధర్పల్లి: మాజీ సీఎం కేసీఆర్ పదేళ్ల కాలంలో తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదని, రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల మయం చేశారని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించిన భక్త మార్కండేయ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా కేసీఆర్ కుటుంబం మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కాంగ్రెస్ పై ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



సిరికొండ: తూంపల్లి ఎదురుకొండ వేంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవాల్లో పాల్గొనాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆహ్వానించారు. కామారెడ్డిలో శనివారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈనెల 7 నుంచి 9 వరకు జరిగే ఉత్సవాలకు రావాలని కోరారు. అరిగెల రమేశ్, జింక రాజేందర్, గణేశ్, బంకట్‌లాల్, జనార్దన్, నవీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి విద్యార్థి సంఘాల మద్దతు

తెయూ(డిచ్‌పల్లి): పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి తెయూ విద్యార్థి సంఘాలు తమ మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు శనివారం తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆవరణలో విద్యార్థి సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. తెయూ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు సాగర్ నాయక్ మాట్లాడుతూ.. విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన నరేందర్‌రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించి శాసన మండలికి భారీ మెజార్టీతో పంపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెయూ గిరిజన శక్తి, ఎంఎస్ఎఫ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



జెండా బాలాజీ ఆలయంలో పూజలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని శ్రీ జెండా బాలాజీ దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమం, అభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీరాం రవీందర్ గుప్తా, ఆలయ కార్యనిర్వాహణ అధికారి వేణు, ప్రశాంత్ కుమార్, జాలిగంగోపాల్, నర్సింగ్ రావు, రామా గౌడ్, ముత్యాల ప్రకాశ్ గుప్తా, చిన్న గంగారాం గుప్తా, కుర్ర శ్రీనివాస్ గుప్తా భక్తులు పాల్గొన్నారు.

గడ్కోల్‌లో ఆలయవార్షికోత్సవం

సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో హనుమాన్ ఆలయ దశమ వార్షికోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో మూలవిరాట్‌ను సుందరంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. గ్రామ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వినియోగదారులకు అనుగుణంగా బ్యాంకు సేవలు



నిజామాబాద్ రూరల్: వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా బ్యాంక్ సేవలు అందించాలని కెనరా బ్యాంక్ హైదరాబాద్ సీజీఎం చంద్రశేఖర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్‌లో హోటల్‌లో కెనరా బ్యాంక్ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కెనరా బ్యాంక్ ఎండీ, సీఈవో సత్యనారాయణ 'కెనరా క్రెస్ట్' అనే నూతన సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. దీనివల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. వినియోగదారులు కెనరా క్రెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ

జక్రాన్‌పల్లి: మండలంలోని బాలానగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బోర్గాంకు చెందిన దాత రాజశేఖర్‌రెడ్డి ఉచితంగా వాటర్ బాటిళ్లను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుసమంజన, ఉపాధ్యాయులు సునీత, సుజాత, రేవతి, శ్రీనివాస్, విఠల్‌రావు, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీసీపీ బస్వారెడ్డి

నిజామాబాద్ నాగారం: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని డీసీపీ(అడ్మిన్) బస్వారెడ్డి అన్నారు. నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో వెల్‌నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ జనవరి 27 నుంచి ఈ నెల 1 వరకు జరిగాయి. శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి డీసీపీ హాజరై మాట్లాడారు. టోర్నీలో పాల్గొన్న క్రీడాకారులకు రూ.10 లక్షల విలువ చేసే హెల్త్ కార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. అనంతరం విజేత జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, నార్త్ ఎమ్మార్వో నాగర్జున, క్లస్టర్ హెడ్ భార్గవ్, జీఎంమన్నె రాజేశ్, శ్రీధర్, నీల మహేశ్, ఆస్పత్రి సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

సదస్సుల ద్వారా మరింత విజ్ఞానం



రాష్ట్ర డెంటల్ సైన్స్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: శాస్త్రీయ సదస్సుల ద్వారా మరింత విజ్ఞానం పెంపొందించుకునే అవకాశం కలుగుతుందని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శనివారం బర్ధిపూర్ శివారులోని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించిన 9వ తెలంగాణ రాష్ట్ర డెంటల్ సైన్స్ కాన్ఫరెన్స్‌లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి హాజరై మాట్లాడారు. దంత వైద్యంలో రోజు రోజుకూ మారుతున్న కొత్తకొత్త చికిత్స విధానాలపై అవగాహన పెంపొందించుకోవచ్చన్నారు. ఆరోగ్యశ్రీ కింద దంతవైద్యానికి సంబంధించిన శస్త్ర చికిత్సలు చేర్చాలని కాన్ఫరెన్స్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నర్సింహస్వామి, డాక్టర్ చలపతిరావు ఎమ్మెల్యేలకు విన్నవించారు. మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి కాన్ఫరెన్స్ జరగనుంది. దంత వైద్య విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యప్రదర్శన ఆహూతులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ఎమ్మెల్యేలను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ఐడీఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నందకుమార్, డాక్టర్ ప్రతాప్‌కుమార్, డాక్టర్ విక్రమ్‌రెడ్డి, డాక్టర్ శ్రీను నాయక్, డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి, డాక్టర్ స్వామి, నిర్వాహకులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌కు గద్దర్ పేరు పెట్టాలి

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు

సుభాష్‌నగర్: సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ కార్యాలయ రోడ్డుకు గద్దర్ పేరు పెడతామనడం సరికాదని, ఆయనపై అంత ప్రేమ ఉంటే గాంధీభవన్‌కు, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి గద్దర్ పేరు పెట్టాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ కార్యాలయం ఉన్న ప్రాంతానికి గద్దర్ పేరు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేశంగా శపథం చేశారని గుర్తుచేశారు. అర్బన్ నక్సలైట్ల మీద కాంగ్రెస్‌కు ఎందుకంత ప్రేమ వచ్చిందన్నారు. గద్దర్‌పై రాజద్రోహం సహా 35 కేసులు పెట్టి, జైలు పాలు చేసింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అవకాశవాది అని, అధికారమే పరమావధిగా రాజకీయ సంచారం చేస్తున్నారని విమర్శించారు. ఎంత మంది రేవంత్‌రెడ్డిలు వచ్చినా బీజేపీ కార్యాలయ ప్రాంతం పేరు మార్చలేరని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు కాలం చెల్లినట్లేనని, దేశానికి నష్టం చేసే పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, ప్రధానకార్యదర్శి న్యాలం రాజు, నక్క రాజేశ్వర్, తిరుపతిరెడ్డి, పద్మారెడ్డి, బొబ్బిలి వేణు, నాయిడి రాజన్న, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిరావాలి



సిరికొండ: హైదరాబాద్‌లో ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు–వేల గొంతుల బహిరంగా సభను విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు మొట్టల దీపక్ కోరారు. మండలంలోని చిన్నవాల్గోట్‌లో సంఘం సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సభ్యులు సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు నక్క రాజేందర్, సంపత్, ఎల్లయ్య, నూత్‌పల్లి రాజు, శోభన్, రాజేశ్వర్, బొబ్బిలి రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని డి–1 సెక్షన్ పరిధిలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–1 ఏడీఈ ఆర్ చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పవర్‌హౌస్ కంపౌండ్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	84,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	76,780		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	90	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	35	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	100
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40, 4.40, 7.25, 10.00
స్క్రీన్-3	ఏజెంట్ గై 001(తెలుగు)-11.00 4.40 మదగజరాజ(తెలుగు)-1.30 ,7.30 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	మదగజరాజ(తెలుగు)-10.10 10.45 డాకు మహారాజు (తెలుగు)-1.20 7.40 - దేవా(హిందీ)-4.25
స్క్రీన్-3	దేవా(హిందీ)-10.45 7.15 10.30 మహిష(తెలుగు)-2.00 రొమాంటిక్ లైఫ్(తెలుగు)-4.30
స్క్రీన్ -4	ఏజెంట్ గై001(తెలుగు)-11.15 స్కై ఫోర్స్(హిందీ)-1.30 10.25 మదగజరాజ(తెలుగు)-4.15 ప్రేమిస్తావా(తెలుగు)-7.25
లలితామహల్	మదగజరాజ (తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	రాచరికం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)